**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ),**

**కమిషనర్ కార్యాలయము, 5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం,**

**అమరావతి- 522237.**

**ప్రచురణార్థము**

**తేదీ: 17.12.2025**

**అమరావతి గ్రోత్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(AGICL) ఎండీగా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి SVR శ్రీనివాస్**

అమరావతి గ్రోత్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(AGICL) ఎండీగా నియమితులైన రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి SVR శ్రీనివాస్(శాంతి వెంకట రత్న శ్రీనివాస్) గారు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతిలోని రాయపూడి APCRDA ప్రధాన కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు ఆయన రెండో ఫ్లోర్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. AGICL ఎండీగా నియమితులైన SVR శ్రీనివాస్‌కు పలువురు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

👉SVR శ్రీనివాస్ గారి నేపథ్యం:

1989 ఐ.ఏ.ఎస్ బ్యాచ్‌కు చెందిన SVR శ్రీనివాస్ గారు మహారాష్ట్ర క్యాడర్‌కు చెందినవారు కాగా..పాలనా సంస్కరణలు, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పోర్టుల అభివృద్ధి తదితర కార్యకలాపాలలో SVR శ్రీనివాస్ గారు కీలకపాత్ర పోషించారు.

✅దేశంలోని మౌలిక వసతుల అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిన అటల్ సేతు(ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్) ప్రాజెక్టు విశిష్ట పురోగతికై SVR శ్రీనివాస్ గారు కీలక బాధ్యతలు చేపట్టారు. సుమారు 22 కిలోమీటర్ల పొడవుతో దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెనగా నిలిచిన ఈ ప్రాజెక్టు ముంబై–నవీ ముంబై మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాక ముంబైలోని జేఎన్‌పీటీ పోర్టు(Jawaharlal Nehru Port Trust) కనెక్టివిటీ, దక్షిణ ముంబైలో ట్రాఫిక్ భారాన్ని తగ్గించడంలో కీలకంగా నిలిచిన ఈ ప్రాజెక్టులో SVR శ్రీనివాస్ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ✅ఈ ప్రాజెక్టు అమలులో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ(JICA) నుంచి లభించిన నిధుల సమర్థమైన వినియోగం, ఇంజినీరింగ్, పర్యావరణం, ఆర్థిక అంశాల సమగ్ర సమన్వయంలో SVR శ్రీనివాస్ ప్రాజెక్టు పురోగతిలో కీలకంగా నిలిచారు.

✅ అలాగే ముంబై పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో పోర్టు ఆధారిత పునర్వికాసానికి దిశానిర్దేశం చేస్తూ, సంప్రదాయ కార్గో కార్యకలాపాల నుంచి ఆధునిక లాజిస్టిక్స్, వాటర్‌ఫ్రంట్ అభివృద్ధి వైపు మార్పుకు పునాది పడటంలో SVR శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారు.

✅ మహారాష్ట్రలో పట్టణ మౌలిక వసతులు, గృహనిర్మాణం, రవాణా & భూవినియోగ ప్రణాళికల అభివృద్ధికై విస్తృత సేవలను SVR శ్రీనివాస్ అందించారు. భారీ మౌలిక వసతి ప్రాజెక్టులు, పీపీపీ నమూనాలు, మౌలిక వసతుల సమగ్ర అభివృద్ధి వంటి రంగాలలో ఆయన అందించిన సేవలు అభివృద్ధికి విలువైన మార్గదర్శకంగా నిలిచాయి.

👉గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు.. ప్రత్యేక వాహక నౌక(SPV)గా ఏర్పాటైన అమరావతి గ్రోత్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(AGICL) ద్వారా రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తామని SVR శ్రీనివాస్ తెలిపారు.

👉రాజధాని అమరావతి నిర్మాణంలో కింద పేర్కొన్న కార్యకలాపాలను AGICL చేపట్టనుంది. ఈ యొక్క ప్రాజెక్టుల కార్యకలాపాలు, సమర్ధవంతమైన నిర్వహణ బాధ్యతలు AGICL పర్యవేక్షించనుంది.

* గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం

* ఎన్టీఆర్ విగ్రహం

* స్మార్ట్ పరిశ్రమలు

* ఐకానిక్ వంతెన

* స్పోర్ట్స్ సిటీ

* రివర్‌ఫ్రంట్ అభివృద్ధి

*రోప్‌వే

* ఇన్నర్ రింగ్ రోడ్(IRR)

* ఇతర ప్రత్యేక ప్రాజెక్టు పనులు

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సీఆర్డీఏ.**

# Retired IAS officer to head Amaravati SPV

'Amaravati Growth and Infrastructure Corporation' aims at accelerating growth in sectors like healthcare, education, sports, entertainment

**The Hindu Bureau**
AMARAVATI

The Andhra Pradesh government has appointed retired IAS officer Sonti Venkata Ratna Srinivas as Managing Director of the newly-formed Amaravati Growth and Infrastructure Corporation Limited (AGICL), a Special Purpose Vehicle (SPV) created to steer high-impact development projects in the Amaravati capital city and region.

The appointment was made through G.O. Rt. No. 1478 issued by S. Suresh Kumar, Principal Secretary, Municipal Administration and Urban Development, on December 16, 2025, along with delegation of powers to enable the corporation to function with operational autonomy. Mr. Srinivas assumed office at his chambers at the APCRDA building on Wednesday.

The AGICL is the third organisation constituted by the State government for the development of futuristic world-class capital city, apart from the existing Andhra Pradesh Capital Region Development Authority (APCRDA), which acts as local urban unit, and the Amaravati Development Corporation (ADC), for infra development.


Sonti Venkata Ratna Srinivas

AGICL has been established under the Companies Act, 2013, in line with the earlier G.O.s aimed at accelerating planned growth in Amaravati. The corporation's board consists of the Principal Secretary to the MA&UD Department as Non-Executive Chairman and five Directors.

The first board meeting held on December 2, 2025, adopted key resolutions, including the recommendation to appoint a full-time Managing Director to oversee the planning, execution and management of special projects.

As per the G.O., the Managing Director has been vested with wide-ranging responsibilities. These include preparing Detailed Development Plans for special projects based on the approved master plan, designing and implementing projects, and operating and maintaining city-level services, subject to APCRDA approval.

The Managing Director is also authorised to select developers, contractors and operators, collect development charges, lease rentals and user charges, and mobilise financial resources from the market in addition to government funding.

### Building from scratch

The powers further extend to developing trunk infrastructure, providing transport, power, water supply, solid waste management, and ICT services in common areas, either directly or through public-private partnership models on smart city principles.

The AGICL will also facilitate social infrastructure such as healthcare, education, sports and entertainment, engage professional expertise from the market, and build capabilities to function as a world-class public agency for Amaravati's projects.

ఈనాడు
epaper.eenadu.net

# ఏజీఐసీఎల్ ఎండీగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా కొత్తగా ఏర్పాటైన అమరావతి గ్రోత్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏజీఐసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్వీఆర్ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాయపూడిలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎండీ శ్రీనివాస్‌కు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. 1989 బ్యాచ్ మహారాష్ట్ర క్యాడర్‌కు చెందిన శ్రీనివాస్‌కు పాలనా సంస్కరణలు, పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పోర్టుల అభివృద్ధి తదితర కార్యకలాపాల్లో విశేష అనుభవం ఉంది. ప్రత్యేక వాహక నౌక (ఎస్పీవీ)గా ఏర్పాటైన ఏజీఐసీఎల్.. అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని శ్రీనివాస్ అన్నారు. గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ పరిశ్రమలు, ఐకానిక్ వంతెన, స్పోర్ట్స్ సిటీ, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, రోప్‌వే, ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఇతర ప్రత్యేక ప్రాజెక్టులను ఏజీఐసీఎల్ పర్యవేక్షించనుంది.

Date : 18/12/2025 EditionName : ANDHRA PRADESH ( GUNTUR ) PageNo :